క్లుప్తంగా

ప్రభుత్వ విప్ ఉదయభానును కలిసిన ఏఎంసీ చైర్మన్



జగ్గయ్యపేట అర్బన్: ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభానును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మం, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఉదయభాను, ఆయన సతీమణి విమలాభానును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ సభలు

కంచికచర్ల(వీరులపాడు): ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరానికి కంచికచర్ల మండలంలోని కీసర, గండేపల్లి గ్రామాల్లో బడ్జెట్, పనుల ప్రణాళికపై సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సునీత మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే 97 పనులను గురించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, ఎంపీడీవో బాలశంకరరావు,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి ప్రణాళిక ఆమోదం

గుమ్మడిదుర్రు(పెనుగంచిప్రోలు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని సర్పంచ్ నక్కా కమల తెలిపారు. స్థానిక సచివాలయంలో సోమవారం ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ ప్రణాళికను ఆమోదించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న సచివాలయ వ్యవస్థ ద్వారా నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాల వితరణ



నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో పారడైజ్‌లోని కృత్రిమ అవయవ కేంద్రంలో ఆంధ్రా బ్యాంక్ శత జయంతి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం విజయవాడ రీజియన్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన పచ్చిగోళ్ల అనిల్, కృష్ణా జిల్లాకు చెందిన మునిపల్లి రవికుమార్, కర్నాటి నాగరాజు, ఏలూరు జిల్లాకు చెందిన మరీదు రమేష్, దాసరి శ్రీనివాసరావులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. హీల్ చిల్డ్రన్ హోమ్‌లో 850 మంది విద్యార్థులకు అన్న వితరణ చేశారు. ముఖ్యఅతిథి, ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో తాము ముందుంటామని చెప్పారు. విశ్రాంత జనరల్ మేనేజర్ జీఎస్‌వీ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి.జగన్‌మోహనరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ ముఖ్య సలహాదారు దేవినేని నన్నారాం, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎన్.కృష్ణమోహన్, కేంద్ర నాయకులు, హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, ఉపాధ్యక్షుడు జీడీవీ ప్రసాదరావు, సీఈఓ కూరపాటి అజయ్‌కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే జేవీవీ ఆశయం

కృష్ణలంక(విజయవాడతూర్పు): శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి వ్యాప్తి చేయడమే జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) ప్రధాన ఆశయమని సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో సోమవారం జేవీవీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌కు సంతాపం తెలిపారు. అనంతరం గేయనంద్ మాట్లాడుతూ సైన్స్‌పై దాడి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో మేధావులు, విద్యావంతులు సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. సమావేశంలో శాస్త్ర విజ్ఞానాన్ని రాష్ట్రంలో నలుమూలాల వ్యాప్తి చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 12 విభాగాలకు సబ్ కమిటీ కన్వీనర్లను నియమించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పూర్వ అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్, మాజీ ప్రధాన కార్యదర్శులు గొంటి మురళీధర్, కె.శ్రీనివాస్, ఎస్.ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని క్యాపో సొసైటీ అధ్యక్షుడు, 5వ వార్డు కౌన్సిలర్ దయాసాగర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా క్యాపో సొసైటీ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయం

- ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్
- వాడవాడలా గాంధీ జయంతి
- గాంధీ విగ్రహాలకు నివాళులు



నందిగామలో ధ్యాన గాంధీ విగ్రహం వద్ద గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను తదితరులు

నందిగామ టౌన్: సత్యం అనే గమ్యాన్ని చేరుకోవటానికి అహింసే ప్రధాన మార్గమని గాంధీ భావించేవారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నందిగామ గాంధీ సెంటరు వరకు పాదయాత్రగా చేరుకుని గాంధీ విగ్రహం వద్ద చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గాంధీ నిజమైన వారసుడిగా నిలిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించారని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అదే బాటలో నడుచుకుంటూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని చెప్పారు.

వత్సవాయి : మండల ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు వెంకట రాజారావు గాంధీ సెంటర్‌లో బాపూజీ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. వత్సవాయిలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, మక్కపేటలో సర్పంచ్ గుడేటి శారమ్మ, భీమవరంలో భీమాల సుజాత, కన్నెవీడులో సర్పంచ్ చావా దుర్గారాణి ఆధ్వర్యంలో మహాత్ముని విగ్రహాలకు పూలమాలలు వేశారు. పంచాయతీ ఈవో షేక్ ఇమామ్‌సాహెబ్, కార్యదర్శి కొమరగిరి సంక్రాంత్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పోలా పూర్ణచంద్రరావు, గుర్రం కృష్ణమూర్తి, పల్లబోతుల నాగేశ్వరరావు, చిరుమామిళ్ల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత గాంధీ
పభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్ : గాంధీ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుదామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గాంధీ జయంతి, భారత రెండో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఉదయభాను పాల్గొని కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు, ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా గాంధీ కన్న కలలు నెరవేర్చే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను ఏర్పాటుచేశారని తెలిపారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిషలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వార్డు వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని వారికి సూచించారు. లాల్‌బహదూర్‌శాస్త్రి సేవలను కొనియాడారు. కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రావు, దుర్గగుడి డైరెక్టర్లు నంబూరి రవి, అల్లూరి భాస్కర్, నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశి కిషోర్, దువ్వల రామకృష్ణ, పూసల పుల్లారావు, బద్దూనాయక్, ఖాదర్‌బాబు, చిరంజీవి, గింజుపల్లి కృష్ణ, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వేముల మల్లేశ్వరరావు, చాపల వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నందిగామ సబ్ జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం



చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

పెనుగంచిప్రోలు: కొణకంచిలో స్వాతంత్ర్య విజయ స్థూపం వద్ద గాంధీ విగ్రహానికి వైద్యాధికారి కె.వాణి నివాళులర్పించారు. ఆయుష్ మినిస్ట్రీ సభ్యులు బొల్లాప్రగడ శ్రీదేవి, ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు ఆర్‌వీఎస్‌ఎస్ శర్మ, నిధివనం సేవా ఫౌండేషన్ కార్యదర్శి కె.వసంత, గ్రామపెద్దలు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు ఆదిమూలం నర సింహారావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

జగ్గయ్యపేట అర్బన్: గాంధీ జయంతి వేడుకలు స్థానిక బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఆ పార్టీ నాయకుడు గోలి రాఘవ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ సీనియర్ నాయకులు సమయమంతుల జాలయ్య, కీసర రాంబాబు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, నాయకులు పెనుగొండ రామకృష్ణ, యర్రమాజు రాఘునాథ్, చిట్టూరి సైదాబాబు, తడాలపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

నందిగామ: గాంధీ జయంతి వేడుకలు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఏ.రవీంద్రరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహారావు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ జనార్ధన్ నాయుడు గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం ఆధ్వర్యంలో స్థానిక సబ్ జైల్ ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.

వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి ఎంపీపీ కోటేరు లక్ష్మి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ నాగుల్‌మీరా, నాయకులు ఆకుల అంజి, పూలా పుల్లయ్య, రమావత్ రాము, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో..

కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలశంకర్‌రావు, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావులు గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

చిల్లకల్లు(జగ్గయ్యపేట): గాంధీ జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌బాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణబాబు, సచివాలయ కార్యదర్శి నరసింహారావు, తదితరులు గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించారు. వేదాద్రి సచివాలయంలో సర్పంచ్ గుడారి పేరయ్య, అనుమంచిపల్లి, గంద్రాయి, రామచంద్రునిపేట, పోచంపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు రామకృష్ణ, త్రివేణి నాయుడు, బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డిలు గాంధీ చిత్ర పటాలకు నివాళులర్పించారు.



వత్సవాయిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు రాజారావు



తిరుపతమ్మవారి ఆలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



కొణకంచిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆయుర్వేద వైద్యాధికారులు

విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన

ఎమ్మెల్సీ అరుణకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన అందిస్తున్నారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక గాంధీ సెంటరులోని గాంధీ విగ్రహం వద్ద బాపూజీ చిత్ర పటానికి సోమవారం ఆయన పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం, సుపరిపాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పాకాలపాటి కృష్ణ, ఓర్సు లక్ష్మి, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆవుల రమేష్ బాబు, నాయకులు మన్నెం దాసు, వైఎస్ఎన్ ప్రసాద్, షేక్ కరిముల్లా, బొమ్మిశెట్టి భాస్కరరావు, నల్లమల్లి మురళి, సూరె రామారావు, గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, కరి రవీంద్ర, సుభానీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేసిన సీఎం జగన్



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



సంతను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

- సంతను ప్రారంభించిన ఎమ్మెల్సీ అరుణకుమార్
- ఆర్‌బీకేను ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అని ప్రచారం చేయకుండా ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చి చూపించారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని లింగాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం దండగ అనేలా పాలన చేస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం వ్యవసాయం పండుగ చేసేలా పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఒక్క లింగాలపాడు గ్రామంలోనే నాలుగేళ్ల కాలంలో రూ.4.09 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టగా రూ.8.49 కోట్ల మేర సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వమని కొనియాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు.

రాష్ట్రంలో ఆదర్శపాలన..
–ఎమ్మెల్సీ అరుణకుమార్..

ప్రతిపక్ష పార్టీల ఓటర్లను సైతం చేస్తున్న మంచితో తమ వైపు తిప్పుకునేలా ఆదర్శ పాలన అందిస్తున్నామని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. లింగాలపాడు గ్రామంలోని ఆర్‌బీకే ఆవరణలో ఏర్పాటు చేసిన సంతను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, బీఎల్‌ఏలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, సర్పంచ్ బొల్లినేని పద్మజ, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, బొల్లినేని శ్రీనివాసరావు, నాయకులు పారుపల్లి హరిబాబు, ఆవుల రమేష్‌బాబు, బొమ్మిశెట్టి భాస్కరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ఆకాంక్ష

- ప్రభుత్వ విప్ ఉదయభాను
- 21వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



పేటలోని 21వ వార్డులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం రాత్రి స్థానిక 9వ సచివాలయం పరిధిలోని 21వ వార్డులోని బుక్కావారి వీధి, ఆకులవారి వీధి, అలాసపురివారి వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్లను అందజేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరు ఇంటి స్థలం ఇప్పించాలని, పక్కా గృహాలు కావాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా మధ్యవర్తుల ప్రమేయం, అవినీతికి తావులేకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాల లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాలో సీఎం వైఎస్.జగన్ జమ చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, దుర్గ గుడి డైరెక్టర్ అల్లూరి భాస్కర్, తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ సుబ్రహ్మణ్యం, వార్డు నాయకులు అలాసపురి వెంకటేశ్వరరావు, తిరుమలరావు, పెద్దాపురపు సుధీర్‌కుమార్, నోముల కృష్ణప్రసాద్, వేముల శేషు, ముక్కాల కౌశిక్, షేక్ లాలూ, మంగళగిరి ముత్యం, ముత్యాల నవీన్, రాజేష్, షేక్ నౌమన్ పాల్గొన్నారు.

మహిళాబిల్లు ప్రగతికి సంకేతం

విజయవాడ కల్చరల్: మహిళా బిల్లు ప్రగతికి సంకేతమని విశ్రాంత అధ్యాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక, తెలుగు కళావాహిని, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ, జీఆర్‌కు పోలవరపు సాహితీ సమితి ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో మంగళవారం మహిళాబిల్లు, పరిమితులు, ప్రయోజనాలు, మహిళా చైతన్యం అంశంగా అభినందన సభ, సినీ సంగీత విభావరి, మహిళలకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతరాయాల చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కోశాధికారి రాజశేఖర రాహుల్, జనవిజ్ఞావేదిక ప్రతినిధి మురళీధరరాజు, రాంప్రసాద్, వివిధ సంస్థల ప్రతినిధులు సింగంశెట్టి చంద్రశేఖర్, చెట్లపల్లి మారుతీ ప్రసన్న, ప్రసూనా రామన్ మహిళల బిల్లును స్వాగతించారు. గాయనీ గాయకులు దేశభక్తి గీతాలను ఆలపించారు.

గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పట్టణంలో గణపతి ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు

నందిగామ: సంకటహర చతుర్ధి నాడు గణపతిని పూజిస్తే కష్టాలు తొలగిపోయి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో సంకటహర చతుర్థి సోమవారం కలిసి రావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పలు గణపతి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. పట్టణంలోని పాత బస్టాండ్‌లో పురాతన గణపతి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు లోకశాంతిని కాంక్షిస్తూ పలు రకాల హోమాలు నిర్వహించారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో, గాంధీనగర్ లోని గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మండలంలోని కూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలోని గణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆ యా ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్ల పంపిణీ

గౌరంపాలెం(విస్సన్నపేట): మండలంలోని తాతకుంట్ల పంచాయతీ గౌరంపాలెం మండల పరిషత్ ప్రాథమిక (ఉర్దూ) పాఠశాల విద్యార్థులకు తాతకుంట్ల గ్రామస్తుడు కె.విష్ణువర్ధనరావు గాంధీ జయంతి సందర్భంగా రైటింగ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్, షటిల్ బ్యాట్‌లను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మేడా తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ కాలీషా, పాపారావు, హెచ్‌ఎం సయ్యద్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును ఆమోదించాలి



నున్న(విజయవాడ రూరల్): ఎస్సీ వర్గీకరణ బిల్లును శీతాకాలంలో జరగబోయే చివరి పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ నవంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని గన్నవరం నియోజకవర్గం మహాజన సోషలిస్టు పార్టీ ఇంచార్జ్ మంద వేణుబాబు అన్నారు. సోమవారం నున్న గ్రామంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పీ రూరల్ మండల నాయకులు చిల్లిముంత కోటేశ్వరావుమాదిగ, తగరం విజయ్‌కుమార్ మాదిగ, ప్రత్తిపాటి దావీదు మాదిగ, తగరం శిఖామణి, తగరం రమేష్, ప్రత్తిపాటి జాన్‌రవి తదితరులు పాల్గొన్నారు.